మన చిరా నిర్దేశం

తగిలిన ప్రతి గాయాన్ని జ్ఞాపకంగా గుర్తుపెట్టుకుంటే అది బాధ.
ఆ తగిలిన ప్రతి గాయాన్ని పటంగా మార్చుకుంటే అది మార్పు.

ఎందుకంటే..
ముల్లుని తొక్కిన కాలుతో భాద పడుతూ అక్కడే ఉండి పోకూడదు. ఈ సారి జాగ్రత్తగా నడవడం మొదలు పెట్టాలి.

నిర్దేశం
మన చిరా నిర్దేశం
హైదరాబాద్ | సోమవారం | 18-09-2023

పోటా పోటీ

(మొదటిపేజీ తరువాయి) తెలంగాణ చరిత్రలో అత్యంత ప్రత్యేకత కలిగిన సెప్టెంబర్ 17న భారీ సభతో కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఎన్నికల శంఖారావం మోగించచారు. తుక్కుగూడలో జరిగే బహిరంగ సభలో ఎన్నికలు వరాలు ప్రకటించారు సోనియాగాంధీ. ఇదే సమయంలో ఇతర పార్టీలకు చెందిన కొందరు కీలక నేతలు కాంగ్రెస్ పార్టీ తీర్థంపుచ్చుకోనున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్‌లో చేరారు. మరోవైపు బీజేపీ కూడా సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించింది. ఇప్పటికే నగరానికి చేరుకుంటున్న అమిత్‌షా ఆదివారం పరేడ్ గ్రౌండ్‌లో జరిగే సభలో ప్రసంగించారు. తెలంగాణలోని బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపనున్నారు. తన పర్యటనలో పార్టీ నేతలతో ప్రత్యేకంగా భేటీ అవుతున్న అమిత్ షా.. ఎన్నికల సన్నద్ధతపై సమీక్షించారు. ఎన్నికల వ్యూహాలపై కీలక సూచనలు చేయనున్నారు. అటు నగరంలో సరికొత్త పోస్టర్ యుద్ధం కూడా మొదలైంది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో కరప్ట్ వర్కింగ్ కమిటీ అంటూ పోస్టర్లు వెలిశాయి. దీనికి పోటీగా అటు బీఆర్ఎస్‌ను ఉద్దేశించి కూడా కాంగ్రెస్ నేతలు పోస్టర్లు వేయడం రాజకీయంగా కలకలం రేపుతోంది. మొత్తానికి సెప్టెంబర్ 17 లక్ష్యంగా సాగిన ఈ పొలిటికల్ ఫైట్‌లో ఎవరు పైచేయి సాధిస్తారో వేచి చూడాల్సిందే.

పద్ధతి మార్చుకోండి.. బీజేపీ నేతలపై అమిత్ షా సీరియస్..!

నిర్దేశం, హైదరాబాద్: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకల్లో పాల్గొనేందుకు ఆదివారం హైదరాబాద్‌లో పర్యటించారు. పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన విమోచన దినోత్సవం వేడుకల్లో పాల్గొని, అనంతరం అక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. అయితే హైదరాబాద్ పర్యటన సందర్భంగా రాష్ట్ర బీజేపీ నేతలకు అమిత్ షా క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రానికి చెందిన బీజేపీ ముఖ్య నేతలతో అమిత్ షా సమావేశమయ్యారు. ఈ భేటీలో కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డితో పాటు ఈటల రాజేందర్, బండి సంజయ్, సునీల్ బన్సల్ పాల్గొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలపై అమిత్ షా నేతలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పార్టీ నేతల మధ్య సఖ్యత లేదనే విషయం గురించి అమిత్ షా ఆరా తీశారు. ఈ సందర్భంగా నేతలకు అమిత్ షా వార్నింగ్ ఇచ్చారు. సీనియర్ నేతలందరూ కలిసి పనిచేయకపోతే పార్టీకి నష్టం జరుగుతుందని, అందరూ పద్ధతి మార్చుకోవాలని అమిత్ షా సీరియస్ అయ్యారు. తనకు అన్నీ విషయాలు తెలుసని, ఇప్పటికైనా నేతలు తమ తీరును మార్చుకోవాలని సూచించారు. ఎన్నికల కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని అమిత్ షా ఆదేశించారు.

పెద్దమ్మా.. మీకు పాదాభివందనం

వృద్ధాప్యంలో మీ సేవాలకు సెల్యూట్

మీ ఇంటికి వస్తే నాకేమి ఇస్తావ్.. మా ఇంటికి వస్తే నాకేమి తెస్తావ్.. సోషల్ మీడియా యుగంలో కనిపిస్తున్న కాలం.. కానీ.. గుర్రాల సరోజనమ్మ మాత్రం అందరిలా ఆలోచన చేయలేరు. పెద్ద మనుసుతో విశాలమైన హృదయంతో ఆలోచన చేశారు. అందుకే తన కోట్ల అస్థిని దానం చేశారు. పెద్దమ్మా.. నీ నిర్ణయానికి పాదాభివందనమమ్మ..

నిర్దేశం, నిజామాబాద్

నా పేరు గుర్రాల సరోజనమ్మ మాది నిజామాబాద్ జిల్లా బోధన్. నేను ఉపాధ్యాయ వృత్తిలో ఉంటే.. మావారు వెంకట్రావు నిజాం షుగర్స్‌లో ఉద్యోగి. ఆర్థికంగా ఏ ఇబ్బందీ లేకున్నా మాకు పిల్లలు లేని లోటు ఉండేది. దత్తత ప్రయత్నాలు చేసినా అవేమీ సాధ్యపడలేదు. పాతికేళ్ల క్రితమే రిటైర్ అయ్యాను. ఆ వచ్చిన డబ్బుతో ఓ ఇల్లు కొన్నా. పింఛన్ వచ్చేది. విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఆయన మరణించారు.

అంతవరకూ తోబుట్టువుల పిల్లలే నా పిల్లలు అనుకున్నా. వాళ్లొచ్చినప్పుడు తెగ సంబరపడేదాన్ని. వాళ్లూ ప్రేమగా ఉండేవారు. కానీ ఆ ప్రేమలన్నీ.. నా ఆస్తి చుట్టూ తిరగడం నచ్చలేదు. ఇవన్నీ చూసి విసిగిపోయి.. ఇంటిని ఏదైనా సంస్థకు విరాళంగా ఇవ్వాలనుకున్నా. ఇలా ఆలోచిస్తుండగా మా ఉపాధ్యాయులు పడుతున్న బాధలే నన్ను కదిలించాయి. విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకి సొంత భవనం లేదని తెలుసుకున్నా. ఆ సంఘానికి ఇంటిని రాసిస్తే ముమ్ముందు ఎందరికో సేవలు అందుతాయని గట్టిగా నమ్మా. నా తర్వాత ఇల్లు సంఘానికి చెందేలా ఏడాదిన్నర కిందటే రిజిస్ట్రేషన్ చేయించా. ఆ ఇంటి విలువ ప్రస్తుతం రెండు కోట్ల రూపాయలు. ఇది తెలిశాక బంధువులు ఇటువైపు రావడమే మానేశారు.

ఆ అవమానం తప్పించాలని..

ఓసారి దగ్గరి బంధువొకరు చనిపోతే అంత్యక్రియలకు వెళ్లా. ఇంటికి కాస్త దూరంగా శవాన్ని ఉంచారు. ఏంటని ఆరా తీయగా.. ఆ ఇంటి యజమాని అనుమతించలేదని తెలిసింది. ఇంకోసారి పరిచయస్థులొకరు చనిపోతే.. వారుండే ఇంటికి దూరంలో అంత్యక్రియలకు కావాల్సిన పనులు చేస్తున్నారు. అద్దె ఇళ్లలో ఉన్నవారికి ఈ బాధలు తప్పడం లేదని అర్థమైంది. ఈ పరిస్థితి అయినవాళ్లని బాధపెడుతుంది కదా! ఈ రెండు ఘటనలూ నన్ను ఆలోచింప చేశాయి. ఇందుకు పరిష్కారంగా వెలిసిందే.. 'ధర్మస్థల్'. ఇందులో చనిపోయినవారి మృతదేహాన్ని అంత్యక్రియలు జరిగేవరకు భద్రపర్చుకోవచ్చు. ఫ్రీజర్ సహా అన్ని సదుపాయాలనూ ఇక్కడ ఉచితంగా అందిస్తాం. ఈ నిర్మాణం ఇప్పుడు తుదిదశకు చేరుకుంది. ఇందుకోసం రూ.20 లక్షలు వెచ్చించా.

చనిపోయాక మాట అటుంచితే... బతికున్న వాళ్ల ఆరోగ్యానికి భరోసా ఎవరు? అందుకే జిల్లా కేంద్రంలో మల్లు స్వరాజ్యం ట్రస్టు సభ్యులు ప్రారంభించిన జెనరిక్ మందుల దుకాణానికి నా వంతుగా రూ.2 లక్షలు విరాళమందించా. ఎటువంటి లాభాపేక్ష లేకుండా.. అసలు ధరకే మందుల్ని అందివ్వడం ఈ ట్రస్టు ఉద్దేశం. దీనివల్ల మధ్యతరగతి, పేదవారికి ఎంతో ప్రయోజనం. రెంజల్‌లోని కందకుర్తి గోదావరి ఒడ్డున గోశాల నిర్మాణానికీ విరాళం ఇచ్చా.

యువతకోసం నా వంతుగా..

ఒక టీచర్‌గా యువతని మంచి బాట పట్టించాల్సిన బాధ్యత నాపై ఉంది. అందుకే పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువత కోసం ప్రభుత్వ గ్రంథాలయంలో రూ.20 వేల విలువైన పుస్తకాలను అందించా. ఏడాదికోసారి చింతకుంట వృద్ధాశ్రమానికి వెళ్తుంటా. అక్కడున్న వృద్ధులకు నిత్యావసరాల్ని, దుస్తుల్ని అందిస్తుంటా. వీలుదొరికినప్పుడల్లా అవయవ దానంపై ప్రచారం చేస్తున్నా. నా మరణానంతరం దేహాన్ని ప్రయోగాలకు వినియోగించాలని ఆమోదపత్రం రాసిచ్చా. మొదట్లో నాకెవరూ లేరునుకునేదాన్ని. ఇప్పుడు ఎంతోమంది ఆప్తులు దొరకడం.. వారిచేత 'పెద్దమ్మ' అని ఆప్యాయంగా పిలిపించుకోవడం నా అదృష్టం.?

ఇట్లు
గుర్రాల సరోజనమ్మ

గీ సెప్టెంబర్ 17ను ఏమంటారు..

"ప్రతి యేడు సెప్టెంబర్ 17న తెలంగాణలో విభిన్న వాదనలు వినిపిస్తాయి. ఒకరు విలీన దినం అంటే మరొకరు విమోచనమని వాస్తవిక చరిత్రతో సంబంధం లేకుండా ప్రకటిస్తారు. జరిగిన పరిణామాన్ని శాస్త్రీయ పద్ధతిలో బెరీజూ వేసుకోకుండా ఎవరికి వారుగా 1948 సెప్టెంబర్ 17న స్వయం ప్రకటనలు చేయడం చారిత్రక తప్పిదమే అవుతుంది. అందుకనే నిజాం సంస్థానంలో జరిగిన మంచి.. చెడులను చర్చించుకుందాం. తెలంగాణ సాయుధ పోరాటంలో భాగస్వామ్యం కానివారు చెప్పే వక్రీకరణలను గుర్తిద్దాం. హైదరాబాద్ సంస్థానం భారత్ యూనియన్ లో కలవనంత వరకు తెలంగాణలో జరిగిన పోరాటాలు, ఆరాటాలన్ని ఫ్యూడల్ నిజాం వ్యతిరేక ఉద్యమాలే అన్నది చారిత్రక సత్యం. అయినా.. సెప్టెంబర్ 17 గురించి నలుగురు కలిసినప్పుడు వాళ్ల మధ్య జరిగే ముచ్చట ఇదే.."

"గీదేందిరా భాయ్.. గింతకు 1948 సెప్టెంబర్ 17ను జాతీయ సమైక్యతా దినోత్సవమా, విమోచన మందామా, విద్రోహమందామా..??" తలపట్టుకుని ఆలోచిత్తుండు మల్లిగాడు. ఆరోజు డైలీ పేపరులలో వచ్చిన వార్తలు అతనిని కన్ ఫ్యూజ్ చేస్తున్నాయి.

"ఓయ్ బావగారు.. కొంప మునిగినట్లు తలపటుక్కున్నవ్..? ఏమైంది..?" దీర్ఘలోచనలో ఉన్న మల్లిగాడి దగ్గరికచ్చి అడిగిండు వెంకటి గాడు. మల్లిగాడు.. వెంకటి గాడు ఇద్దరూ దోస్తులు.. కానీ... వాళ్లు బావ.. బామ్మర్ధుల వరుసతో పిలుచుకుంటారు.

"బామ్మర్ధి నీకేట్ల జెబితే అర్థమైతాదో.. ఇయ్యాల్ల సెప్టెంబర్ 17 అంటే.. గా నిజాం నిరంకుశ పాలనను తన్నితరమేసిన రోజు. గదా...?"

"ఔను.. కాదని ఎవరన్నారోయ్.. నిజాం పాలకుల్ని తన్ని తరిమేసిన రోజైతే నీవెందుకు తలపట్టుకుని ఆలోచిత్తున్నావోయ్. నాకర్థమైతలేదు." అన్నాడు వెంకటి గాడు.

"ఇగో.. గీ పేపరులు జూడు.. బీజేపోడెమో గియ్యాల్ల విమోచన దినోత్సవం అని అంటుండ్రని రాసిండ్రు.." అన్నాడు మల్లిగాడు.

"అగో గా నిజాం పాలన పోయిన్రోజును విమోచన దినోత్సవం అంటే తప్పేంటి..?" అడిగిండు వెంకట్ గాడు.

"ఓయ్... గిప్పుడు జరుగుతున్న పాలిటిక్స్ నీకర్థమైతే గిట్ల మాట్లాడవ్.. బీజేపోడు విమోచన దినోత్సవమంటుండు. అధికార బీఆర్ఎస్ పార్టోడెమో జాతీయ సమైక్యతా దినోత్సమంటుండ్రు. ఇగ పోతే తెలంగాణ కోసం సాయుధ పోరాటం చేసినోళ్లెమో విద్రోహ దినోత్సమంటుండ్రు.. నిర్దేశ మోడెమో విలీనదినోత్సమంటుండు. గీళ్లంతా ఓళ్లకు ఇష్టమున్నట్లు గాళ్లు చెబుతుంటే వీళ్లు చెప్పిందాంట్లో ఏది నిజమో.. ఏదబద్దమో అర్థం గాక తల పట్టుకుంటుండ్రు గదా.. పొద్దున్నే నా కొడుకు ఎల్లిగాడు పేపర్ జూసి ఇయ్యాల్ల రోజును ఏమాంటారే బాపు అని అడిగిండు. ఏమి జెప్పాలో అర్థం గాక ఇగో గా పేపరులన్నీ కింద పడేసి నెత్తి పట్టుకున్న." అన్నాడు మల్లిగాడు.

"అగో.. జర్నలిస్ట్ యాదగిరన్నా గిటే అస్తుండు చూడు. ప్రపంచంలో ఏదన్న డౌట్ ఉంటే తనని అడిగితే కరక్ట్ సమాధానం చెబుతాడు." అన్నాడు వెంకటి గాడు.

"అన్నా... నమస్తేనే.. కరక్ట్ టైమ్‌కు వచ్చినవ్." యాదగిరన్నకు చేతిలో చేతిచ్చిండు మల్లిగాడు.

"ఇద్దరు దోస్తులు గలిసి ఏదో ముచ్చట పెట్టిండ్రు..? ఇంతకు నన్నేదో అడుగుతాంటుండ్రు..? ఏమ్ ముచ్చట.." అడిగిండు యాదగిరి.

"అన్నా.. గియ్యాల్ల సెప్టెంబర్ 17 గదా బీజేపోళ్లెమో విమోచన దినోత్సవం అంటుండ్రు. కమ్యూనిష్టోళ్లెమో విద్రోహ దినోత్సవం అంటుండ్రు. ఇక పోతే మన అధికార బీఆర్ఎస్ పార్టోళ్లెమో అంటే కేసీఆర్ జాతీయ సమైక్యతా దినోత్సవం అంటుండు.. నిర్దేశపోళ్లెమో విలీన దినోత్సమంటుండ్రు. గింతకు గీ రోజును ఏమాంటారే..?"

"ఇగో.. మీకు నిజం చెప్పల్నా..? 17 సెప్టెంబర్ 1948 రోజున గీ బీజేపోడు లేడు.. బీఆర్ఎసోడు లేడు. ఎంఐఎం వాడు లేడు. ఉన్నదల్లా కాంగ్రెసోళ్లు, కమ్యూనిష్టోళ్లు మాత్రమే ఉండుండ్రి. కమ్యూనిష్టుల్లయితే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా మత్తు కొట్లాడిండ్రు. గా కొట్లాటలా నాలుగు వేల మందికి పైగానే జీవం ఇడిచిండ్రు. కమ్యునిస్టు పార్టీ ఊళ్లల్లో రక్షణ దళాలు ఏర్పాటు జేసుకున్నాయి. భూమి, భుక్తి, విముక్తి కోసం లక్షలాది మంది పబ్లిక్ తుపాకులు పట్టుకుని నిజాం తొత్తులతో కొట్లాడిండ్రు. రెండువేల మంది గెరిల్లాలు, 15 వేల గ్రామ వాలంటీర్ దళాలతో, లక్షలాది పబ్లిక్ అండతో భూస్వాముల భూముల్లో ఎర్ర జెండాలు పాతి భూమి లేని గరీబోళ్లకు పంచి పెట్టిండ్రు. నిజాం నిరంకుశ నియంత పాలన నుంచి మూడు వేల గ్రామాలను విముక్తి చేసిన ఘనత కమ్యూనిష్టులకు దక్కుతుంది. కానీ.. గీ బీజేపోళ్లు.. బీఆర్ఎసోళ్లు ఇద్దరూ గీ రోజును రాజకీయం చేసి ఎళక్షన్ లలో లాభం పడాలనుకుంటుండ్రు." పూచ గుచ్చినట్లు చెప్పిండు జర్నలిస్ట్ యాదగిరి.

"అదేందన్నా... కమ్యూనిష్టులు నిజాం పాలనకు వ్యతిరేకంగా కొట్లాడితే గాళ్లెమో గీ ఎలక్షన్ లలో గాళ్లు కనిపిత్తాలేరు. గదే.. బీజేపోళ్లెమో విమోచన దినోత్సవం అని చెప్పి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను తెప్పించి పరేడ్ గ్రౌండ్ లో మీటింగ్ పెట్టిండ్రు. ఇక పోతే మన అధికార బీఆర్ఎస్ పార్టోళ్లెమో జాతీయ సమైక్యతా దినోత్సవమని చెప్పి ముస్లీంల మనసులను నొప్పియ్యకుండా మాట్లాడుతుండ్రు. ఎంఐఎం వాళ్లతో కేసీఆర్ దోస్తానీ చేస్తుండు గదా.. ఇగో.. గాళ్ల కోసమే జాతీయ సమైక్యతా దినోత్సవం అంటుండ్రు."

"అగో.. నీవు టీవీలో చూడా లేదా..? సీఎం కేసీఆర్ కూడా జాతీయ సమైక్యతా దినోత్సవం అంటూ గన్ పార్క్ లో అమరవీరుల స్థూపంకు నివాళులు అర్పించిండు. కేసీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించిండు. గాయినెంట గవర్నమెంట్ చీఫ్ సెక్రటరీ, డీజీపీ కూడా ఉన్నారు.

"యాదగిరన్నా.. సొమ్మొక్కొడిది సోకొక్కొడిది అంటే గిదెనెమో..? కమ్యూనిష్టులెమో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కొట్లాడితే వాళ్లెమో కనిపించకుండా పోయిండ్రు. గీళ్లంతనెమో.. సెప్టెంబర్ 17 రోజును పండుగలా జేసుకుంటుండ్రు. మరి కాంగ్రెసోళ్లు గీ రోజును ఏమాంటుండ్రే..?"అడిగిండు వెంకటి గాడు.

"గాళ్ల నొల్లి గాళ్లకుంది. నిన్న సీడబ్లూసీ మీటింగ్ మన హైదరాబాద్‌లో పెట్టుకుంటుండ్రు గదా.. గియ్యాల్లా విజయ భేరి పబ్లిక్ మీటింగ్ పెట్టిండ్రు. గా మీటింగ్‌లో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ సెప్టెంబర్ 17 గురించి ఏమైనా మాట్లాడుతదచ్చు." అన్నాడు మల్లిగాడు.

"అగో.. ముగ్గురు కలిసి ఏదో సీరియస్ గా డిస్కార్షన్ పెట్టిండ్రు." అప్పుడే గక్కడికి వచ్చిన ప్రొఫెసర్ ఏంఎ మాలిక్ అడిగిండు. "నిజాం పాలనలో మనుషులను ఎంత ఘోరంగా హింసించాడో.. ఎన్నీ ఆగాయిత్యాలను చేసిండో మాట్లాడు కుంటున్నాం." అన్నాడు జర్నలిస్ట్ యాదగిరి.

"అగో మీరు నిజాం నవాబు చేసిన మంచి పనుల గురించి కూడా మాట్లాడుకోవాలి గదా..?" అన్నాడు మాలిక్.

"నిజాం నవాబు మంచి పనులు జేసిండా..? అవెంటో నీవే జెప్పే.." అడిగిండు మల్లిగాడు.

"నిజాం పాలనలో జరిగిన అభివృద్ధి పనులను చూస్తుంటే అవి ఇప్పటికీ చెక్కు చెదరలేవు. రజకార్ల వల్ల నిజాం నవాబులకు చెడ్డ పేరు వచ్చిండచ్చు.. కానీ, వాళ్లు చేసిన పనులు శాశ్వతంగా ఇప్పటికీ మన కండ్ల ముందు కనిపిస్తున్నాయి." వివరించిండు మాలిక్. "మాలిక్ భాయ్.. ఇంతకు ఏమేమి చేసిండో చెప్పచ్చు గదా" అడిగిండు మల్లిగాడు.

"నిజాం సాగర్ ప్రాజెక్ట్, ఉస్మానియా హాస్పిటల్, ఉస్మానియా యూనివర్సిటీ, నీలోపర్ ఆసుపత్రి, ఉస్మాన్ సాగర్, హిమాయిత్ సాగర్, హుస్సేన్ సాగర్, పెద్ద చెరువుల నిర్మాణం, ఆ చెరువు కట్ట మధ్యలో కట్ట మైసమ్మ గుడి కట్టించి మతసామరస్యం పెంపొందించిండు. మీకు తెలుసా.. నిజాంను నియంత అంటూ వర్ణించే వాళ్లే ఎక్కువ. కానీ.. ఉరిశిక్షను రద్దు చేసిన ఘనత నిజాం నవాబుదే. 1918లో దళితులు వెనుక బడ్డారని కోటి రూపాయలతో నిధిని ఏర్పాటు చేశారు. భద్రాది దేవాలయం, యాదగిరి గుట్ట దేవాలయం, తిరుపతి దేవాలయం హిందు దేవాలయాలకు కూడా డబ్బులు పంపిన చరిత్ర నిజాం వారిదే." వివరించిండు మాలిక్.

"ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే మన సీఎం కేసీఆర్ ఏమాన్నాడో తెలుసా..? నక్సలైట్ల ఎజెండా మా ఎజెండా అన్నాడు. మరి.. ఆచరణలో నక్సలైట్లను పట్టుకుని ఎన్ కౌంటర్‌లు చేస్తాలేరా..? ఉపా చట్టం కింద 120 మందిపై అక్రమ కేసులు పెట్టలేదా..? గవన్నీ ఎందుకు కేసీఆర్ పేదలకు రూపాయికి కిలో బియ్యం ఇత్తుండు. రైతులు ఎవ్సం చేసుకోడానికి డబ్బులు ఇత్తుండు. రైతులు చస్తే ఆ ఇంటోళ్లకు ఐదు లక్షలు ఇత్తుండు. దళిత కుటుంబానికి పది లక్షలు ఇత్తుండు. పేదోళ్లు ఫారిన్ పోయి చదు కోడానికి లక్షలు ఇత్తుండు. ఇగో.. గిట్ల చెప్పుకుంటా పోతే మత్తున్నాయి. గవన్నీ కాదు.. నిజాం నిరంకుశ పాలనలో పబ్లిక్ ఎంత అరి ఘోష పడ్డారో గా విషయం ఆలోచిం చాలి." అన్నాడు జర్నలిస్ట్ యాదగిరి.

"ఇంతకు గీ సెప్టెంబర్ 17ను ఒకప్పుడు కమ్యూనిష్టోళ్లు తప్ప ఓడు కూడా యాది జేసినోడు లేడు. కానీ.. ఎలక్షన్‌లు వస్తున్నాయి గదా.. గిట్లా సెప్టెంబర్ 17ను పండుగలా జరుపుకుంటుండ్రు."అన్నాడు మల్లిగాడు.

"ఇగో.. ఎలక్షన్‌లలో లాభపడి సీఎం సీటు తెచ్చుకోవాలని బీజేపోళ్లు.. బీఆర్ఎసోళ్లు.. కాంగ్రెసోళ్లు ఒళ్లకు గాళ్లే మత్తు ప్రయత్నాలు జేస్తుండ్రు.. నిజాంకు వ్యతిరేకంగా కొట్లాడినోళ్లు కమ్యూనిష్టోళ్లెమో అడ్రసు లేకుండా పోయిండ్రు." అన్నాడు వెంకటి గాడు.

"అగో.. కమ్యూనిష్టోళ్లను తక్కువేసి మాట్లాడుతున్నవేంది..? పబ్లిక్‌కు ఏదన్న బాధచ్చిందంటే ఇప్పటికి ముందుండి కొట్లాడేది గాళ్లే.. ఎలక్షన్‌లో గాళ్లు పోటీ చేస్తే మాత్రం పబ్లిక్ ఓట్లు వేసి గెలిపిచ్చేటోళ్లే లేరు." అన్నాడు మల్లిగాడు.

"గీ ముచ్చట ఒడిసేది కాదు.. నేను పోయాత్తా.." అని చెప్పి వెళ్లిపోయిండు జర్నలిస్ట్ యాదగిరి. తరువాత మాలిక్, మల్లిగాడు, వెంకటి కూడా గాళ్ల ఇళ్లాల్లకు పోయిండ్రు.

- తీస్ మార్యన్ మల్లిగాడు

సాంఘిక విప్లవ కారుడు పెరియార్‌కు జోహార్లు

నాస్తికోద్యమ పితామహుడు, మానవవాది, సంఘ సంస్కర్త, ద్రావిడ ఉద్యమ వ్యవస్థాపకుడు, స్వయం గౌరవ ఉద్యమ నాయకుడు, హేతువాది, మత ఆధిపత్య వ్యతిరేకి పెరియార్ రామస్వామికి జోహార్లు పెరియార్ బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు. ఆయన కుల నిర్మూలన కోసం, స్త్రీ విమోచన- సాధికారత కోసం, పురుష- స్త్రీ సమానత్వం కోసం, అందరికీ సమాన హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడాడు.



పెరియార్ కులాంతర వివాహాలను, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించాడు. అంటరానితనాన్ని నిరసించాడు. కుల రహిత సమాజాన్ని కాంక్షించాడు. కాలం చెల్లిన దుష్ట సమాజం స్థానే హేతువు, సమానత్వం, మానవ గౌరవం పునాదులుగా కొత్త సమాజాన్ని నిర్మించటానికి పూనుకున్నాడు.

పెరియార్ తాత్వికత ఆలోచనలు రాజకీయ సాంస్కృతిక కార్యక్రమాలు బ్రాహ్మణవాదం పై కేంద్రీకరించి వున్నాయి. బ్రాహ్మణులు తమ మత సూత్రాలు, ఆచారాల ద్వారా అన్ని ఇతర కులాలపై అధిపత్యానికి వ్యతిరేకంగా పెరియార్ హేతువాదాన్ని ప్రతిపాదించాడు. హిందూ మతాన్ని మూఢనమ్మకమని సూచించాడు.

పెరియార్ మహాత్మా గాంధీ బ్రాహ్మణీయ ఆలోచనలను పూర్తిగా తిరస్కరించినాడు. పెరియార్ 1924లో కేరళలోని దేవాలయాల్లో దళితులకు ప్రవేశం కల్పించాలని డిమాండ్ చేసిన ఉద్యమానికి నాయకత్వం వహించిన తర్వాత అట్టడుగు కులాల నాయకుడిగా విస్తృతంగా గుర్తింపు పొందారు. అట్టడుగు కులాల్లో ఆత్మ గౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో ఆత్మగౌరవ ఉద్యమాన్ని కొనసాగించిన ఉద్యమ కారుడు తమిళనాడులో హిందీని విధించడాన్ని వ్యతిరేకిస్తూ ఆయన చేసిన ప్రచారం దక్షిణ భారతదేశంలోని అన్ని హిందీ వ్యతిరేక ఉద్యమాలకు మూలం. అతను హిందీని తమిళుల బ్రాహ్మణ ఆధిపత్యానికి సాధనంగా భావించాడు. బ్రాహ్మణ వాదంలో వున్న కుల మత లింగ వివక్ష ల పై తీవ్రమైన మిలిటెంట్ సాంఘిక రాజకీయ ఉద్యమాల కు నాయకత్వం వహించాడు. వీటిని ఆత్మగౌరవ పోరాట ప్రాతిపదికగా కొనసాగిం చడం లో పెరియార్ తమిళ నాడు లో గొప్ప పాత్ర నిర్వర్తించాడు. భూస్వామ్య పెట్టుబడి దారీ దోపిడీ ని వ్యతిరేకించడం లో కమ్యునిస్ట్ లతో కలిసి పని చేసినాడు. పెరియార్ రచనల లో కొన్ని కోటేషన్లు. "దేవుడు లేడు, దేవుడు లేడు, దేవుడు లేడు. దేవుణ్ణి కనిపెట్టినవాడు మూరు?డు. దేవుణ్ణి ప్రచారం చేసేవాడు నీచుడు. దేవుడిని పూజించేవాడు అనాగరికుడు."

"పురుషుడు స్త్రీని తన స్వంత ఆస్తిగా పరిగణిస్తాడు మరియు తనలాగే భావాలను కలిగి ఉండగలడు. భూస్వాములు సేవకులతో ప్రవర్తించే విధానం, ఉన్నత కులస్థులు నిమ్న కులస్థుల పట్ల ప్రవర్తించే విధానం కంటే పురుషుడు స్త్రీలతో ప్రవర్తించే విధానం చాలా దారుణంగా ఉంది. ఇవి పరస్పరం ప్రభావితం చేసే పరిస్థితులలో మాత్రమే వారిని చాలా కించపరుస్తాయిబీ కానీ పురుషులు వారి పుట్టుక నుండి మరణించే వరకు క్రూరంగా మరియు బానిసలుగా ప్రవర్తిస్తారు."

"దేశీయులు గ్రహాలకు సందేశాలు పంపుతున్నారు. చనిపోయిన మా నాన్నగారికి బియ్యం, తృణధాన్యాలు బ్రాహ్మణుల ద్వారా పంపిస్తున్నాం. ఇది తెలివైన పని?"

"దేవుడు లేడు. దేవుణ్ణి సృష్టించినవాడు మూరు?డుబీ అతని పేరును వ్యాప్తి చేసేవాడు దుష్టుడు మరియు అతనిని పూజించేవాడు అనాగరికుడు."

"పురుషులందరూ సమానులుగా జన్మించారు, బ్రాహ్మణులు మాత్రమే అత్యధికులని మరియు ఇతరులందరూ పరియా (అంటరానివారు) లేదా పంచమ వలె తక్కువ అని చెప్పడం పూర్తిగా అర్థంలేనిది. అలా అనడం దుర్మార్గం. ఇది మాపై ఆడిన పెద్ద బూటకం."

" మన స్త్రీలు ఎక్కువగా కాలక్షేపాలకు, (మత ప్రసంగాలకు) హాజరవుతారు కాబట్టి వారు బ్రాహ్మణుల తప్పుడు మరియు కల్పిత ప్రచారాల వల్ల మూఢ నమ్మకాలు, గుడ్డి నమ్మకాలు మరియు అనైతికతలకు బలైపోయారు"

" ఇప్పటికీ బ్రాహ్మణులను విశ్వసించే వారు మారుతున్న కాలాన్ని తీవ్రంగా పరిగణించి, మేల్కొన్న జీవితాన్ని గడపడం ప్రారంభించాలి."

(ఈరోజు 145 వ జయంతి)

సేకరణ... జంపన్న ఫేస్ బుక్